నెలలోపే ఆక్రమణలన్నీ తొలగించాలి
● పట్టణాభివృద్ధి శాఖ మంత్రి సురేష్ ఆదేశం
● పనుల జాప్యం పట్ల అధికారులపై ఆగ్రహం

గోడను ఢీ కొన్న బైకు
6
● ఇద్దరు యువకుల దుర్మరణం

మొక్కజొన్నలతో అలంకరణలో ప్యాలెస్ రోడ్డు ఆంజనేయస్వామి



మహాలక్ష్మి లే అవుట్‌లో భక్తుల సందడి



నమో వాయుపుత్రా..!

హనుమాన్ నామస్మరణతో ఆలయాలు మార్మోగాయి. రాష్ట్రవ్యాప్తంగా అంజన్న భక్తులు పూజలు నిర్వహించి భక్తిని చాటుకున్నారు. ఆంజనేయస్వామి ఆలయాలు, మారుతి మందిరాలు, సీతారామ ఆలయాల్లో హనుమద్‌వ్రత పూజలు మంగళవారం అంగరంగ వైభవంగా సాగాయి. హనుమంతుడి జన్మస్థలంగా భావించే కొప్పళ జిల్లా అంజనాద్రి కొండలపై వేలాదిమంది భక్తులు పూజల్లో పాల్గొన్నారు. బెంగళూరులోని వందలాది ఆలయాల్లో పూజలు నిర్వహించారు. తెల్లవారుజామునుంచే ఆలయాలలో అభిషేకం, ప్రత్యేక హోమాలు, పూజలు నిర్వహించారు. ఆ తర్వాత భక్తుల సందర్శనకు వీలు కల్పించారు. ప్రతి ఆలయం వద్ద భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. పలుచోట్ల అన్న ప్రసాదం పంపిణీ చేశారు. ఆంజనేయ వేషధారులు నగరంలోని పలు కూడళ్లలో విన్యాసాలు ఆకట్టుకున్నాయి. హనుమాన్ నామస్మరణ మార్మోగింది.




స్వామిని దర్శించుకుంటున్న భక్తులు

ఆంధ్రజ్యోతి (బెంగళూరు)



అరకెరెలో ఆంజనేయస్వామి రథోత్సవం



చామరాజపేటలో పంచముఖ ఆంజనేయుడు

బసవేశ్వర నగర్ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

ఆనందరావ్ సర్కిల్‌లో హనుమాన్ వేషధారుల సందడి



మహాలక్ష్మి లే అవుట్‌లో పూజలందుకుంటున్న హనుమంతుడు

'స్థానికం'లో భారీగా ఖాళీలు

● ఏళ్ల తరబడి భర్తీ కాని పోస్టులు ● కాంట్రాక్టు సిబ్బందిపైనే భారం ● లబ్ధిదారులకు చేరని పథకాలు



బెంగళూరు, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): ప్రజాసేవ సరళీకృతంగా ఉండాలని ప్రభుత్వ పథకాలతోపాటు పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్‌దీపాలు వంటి కీలకమైన పనులు ఎప్పటికప్పుడు అమలు కావాలని జనాభాకు అనుగుణంగా స్థానిక సంస్థలను నెలకొల్పారు. జనాభా పెరిగినా, ప్రధాన నగరాలకు సమీపంలో ఉన్నా విలీనం చేస్తారు. తద్వారా నగర, పురసభ, పట్టణ పంచాయతీల పరిధిలో నివసించే ప్రజలకు వెంటనే సౌకర్యాలు సమకూర్చాలనేది ప్రభుత్వ ఆశయం. అయితే ఇటీవల స్థానిక సంస్థల్లో ఉద్యోగాలు భర్తీ చేయకపోవడంతో భారీగా ఖాళీలు ఏర్పడ్డాయి. దీంతో ప్రజలకు పథకాలు చేరడంలో ఆలస్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.

● రాష్ట్రవ్యాప్తంగా నగరసభ, పురసభ, పట్టణ పంచాయతీల్లో ఖాళీలు భారీగా ఉన్నాయి. రెగ్యులర్ నియామకాలు లేకపోవడంతో కాంట్రాక్టు సిబ్బంది ద్వారానే అన్ని పనులు అమలు చేయాల్సి వస్తోంది. కాంట్రాక్టు సిబ్బందిని పని ఒత్తిడితో వేధింపులేగానీ వారి ఉద్యోగాలకు భద్రత లేకుండాపోయింది. పాలకవర్గం లేదా అధికార వర్గంలో ఎవరికీ ఆగ్రహం వచ్చినా బలయ్యేది కాంట్రాక్టు ఉద్యోగులే. నాలుగు దశాబ్దాల క్రితంతో పోలిస్తే పట్టణ పంచాయతీల్లోనూ అభివృద్ధి, ఆదాయం పెరిగింది. కానీ పనిచేసే ఉద్యోగులే లేకుండా పోయారు. రాష్ట్రంలో 61 నగరసభలు, 123 పురసభలు, 117 పట్టణ పంచాయతీలు ఉన్నాయి. వీటన్నింటికీ కలిపి 37,758మంది రెగ్యులర్ ఉద్యోగులు పనిచేయాల్సి ఉండేది. ప్రస్తుతం అన్నింటికీ కలిపి పనిచేస్తున్నవారు 10,858 మంది మాత్రమే. ఖాళీపోస్టులు 26,900 ఉన్నాయి. 13,208మంది కాంట్రాక్టు పద్ధతిన పనిచేస్తున్నారు. సిబ్బంది కొరతతో ప్రతి రోజూ రెగ్యులర్ ఉద్యోగులకు బాధ్యతలు పెరిగిపోతున్నాయి. కాంట్రాక్టు పద్ధతిన నియమించుకుంటున్నా వారికి పూర్తిస్థాయి బాధ్యతలు అప్పగించడం లేదు. ఆర్థిక పరమైన, బాధ్యతాయుతమైన పర్యవేక్షణ రెగ్యులర్ ఉద్యోగుల ద్వారానే అమలు చేస్తున్నారు. రాజీవ్ ఆవాజ్ యోజనె, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, చిన్న, మధ్య తరహా పట్టణాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, తాగునీటి సరఫరా, ముఖ్యమంత్రి నగరోత్థాన, అమృతనగర పథకంతోపాటు పలు పథకాల అమలుకు ఏటా కేంద్రం, రాష్ట్రాలనుంచి వేల కోట్ల రూపాయలు విడుదల చేస్తున్నారు. అయితే ఉద్యోగుల కొరతతో నగరసభలలో కొంత మెరుగు అనిపించినా పట్టణ పంచాయతీల పరిధిలో పథకాలు ప్రామాణికంగా అమలు కావడం లేదు. ప్రజలు నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోంది. బర్త్, డెత్ సర్టిఫికెట్లకోసం నెలల తరబడి వేచియుండాల్సిన పరిస్థితి ఉంది.

జిల్లాలవారీగా ఉద్యోగాల ఖాళీలు

బెళగావి జిల్లాలో అత్యధికంగా 3472 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. శివమొగ్గలో 1798 పోస్టులు, బాగల్కోటెలో 1309 పోస్టులు బెంగళూరు నగరలో 1023 పోస్టులు, దక్షిణకన్నడలో 1022 పోస్టులు, మైసూరులో 955, కోలారులో 936, ఉత్తరకన్నడలో 935, హావేరిలో 833, గదగ్‌లో 722 పోస్టులు, మండ్యలో 672 పోస్టులు, చిత్రదుర్గ 691 పోస్టులు, చిక్కబళ్లాపుర 680, రామనగరలో 651, హాసన్‌లో 597, కలబురగిలో 595, విజయపురలో 559 పోస్టులు, బెంగళూరు గ్రామీణలో 596 పోస్టులు, ఉడుపిలో 508, చిక్కమగళూరు 493, తుమకూరులో 466, దావణగెరెలో 343 పోస్టులు, చామరాజనగరలో 282, కొడగులో 163, ధారవాడ జిల్లాలో 145 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

ఆదాయానికి గండి

స్థానిక సంస్థలలో నీటి బిల్లులు, ఆస్తి పన్నులు, వాణిజ్యపన్నులు వంటి ఆదాయ వనరులు సకాలంలో వసూలు చేయలేకపోతున్నారు. దీంతో స్థానిక సంస్థల ప్రగతికి గొడ్డలిపెట్టు అవుతోంది. మరోవైపు కోట్లాదిరూపాయలు ప్రభుత్వ ఖజానాకు గండి పడుతోంది. ఏడాది నుంచి ఏడాదికి ఆదాయం పక్కదారి పడుతోంది. పన్నుల వసూళ్లు, కొత్తగా పన్నులు విధించడంతోపాటు వివిధ ఆదాయ మార్గాలలో అవినీతి చోటు చేసుకోవడంతో ఆదాయం పక్కదారి పడుతోంది. ఆస్తిపన్ను వసూళ్లకు రాష్ట్రంలో నిర్దిష్టమైన నిబంధనలు లేకుండా పోయాయి. ఏటా ప్రభుత్వ ఆదాయానికి వేల కోట్ల రూపాయలు నష్టం కలుగుతోంది. పన్నుల వసూళ్లు సమగ్రమైన విధానంలో అమలు చేయకపోవడంతో నగరసభ, పురసభ, పట్టణపంచాయతీలతోపాటు స్థానిక సంస్థలలో భారీగా అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి.

రెగ్యులర్ ఉద్యోగులు

రెగ్యులర్‌గా ఉద్యోగులను నియమించుకోకుండా కాంట్రాక్టు పద్ధతితో తీసుకుంటున్నందున వారు ఎలాగైనా ఉద్యోగంలో చేరాలని, ఎంతో కొంత వెనకేసుకోవచ్చునని వచ్చేవారు ఉన్నట్టు విమర్శలు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉండే ఉద్యోగాలకోసం 13,208మందిని అంచెలంచెలుగా నియమించుకున్నారు. నిర్దిష్ట వేతనానికి తగిన పనిని కేటాయిస్తున్నారు. గ్రూప్ 'ఏ' హోదాకు 34మంది, గ్రూప్ 'సీ'లో 2439, డి గ్రూప్‌లో 9803 తో కలసి మొత్తం 13208మంది పనిచేస్తున్నారు. గ్రూప్ బి పోస్టులకు కాంట్రాక్టు ఉద్యోగులను తీసుకోలేదు. కానీ కొన్ని నగరసభ, పురసభ, పట్టణ పంచాయతీలలో మంజూరైన పోస్టులకంటే ఎక్కువమంది పనిచేస్తున్నారు. పలు కారణాలతో పురసభలు, పట్టణ పంచాయతీలను అప్‌గ్రేడ్ చేశారు. అయితే తగిన సిబ్బందిని కేటాయించకపోవడంతో అభివృద్ధి పనులు కుంటుపడుతున్నాయి.

మాజీ ఎమ్మెల్యే ఆర్‌వీ దేవరాజ్ కన్నుమూత

● నివాళి అర్పించిన సీఎం సిద్ధరామయ్య ● నేడు కనకపుర తాలూకా సోమనహళ్లిలో అంత్యక్రియలు



దేవరాజ్‌కు నివాళి అర్పిస్తున్న సీఎం సిద్ధరామయ్య

బెంగళూరు, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, చిక్కపేట మాజీ ఎమ్మెల్యే ఆర్‌వీ దేవరాజ్ (68) సోమవారం రాత్రి కన్నుమూశారు. ఈనెల 3న బుధవారం జన్మదినం కావడంతో మైసూరు చాముండేశ్వరి దర్శనంకోసం వెళ్లారు. మైసూరుకు చేరుకోగానే ఛాతీలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు ఆయన్ని ఆస్పత్రిలో చేర్పించారు. ఆ తర్వాత జయదేవ హృద్రోగ ఆసుపత్రికి తరలించాలని తీర్మానించారు. ఆసుపత్రికి వెళ్తుండగానే మార్గమధ్యంలో తుదిశ్వాస వీడారు. ఆర్‌వీ దేవరాజ్ 1957 డిసెంబరు 3న జన్మించారు. విద్యాభ్యాసం ముగిశాక 1989లో బెంగళూరు చామరాజపేట నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2000 నుంచి 2007 వరకు కేఎస్ ఆర్టీసీ చైర్మన్‌గాను, కేపీసీసీ ప్రధాన కార్యదర్శిగా, ఏఐసీసీ సభ్యుడిగాను వ్యవహరించారు. 2008లో శాసనసభ నియోజకవర్గాల పునర్విభజనతో ఎస్‌ఎం కృష్ణకోసం నియోజకవర్గాన్ని వదులుకున్నారు. ఆ తర్వాత ఎస్‌ఎం కృష్ణ ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహిత నేతగా గుర్తింపు పొందారు. తర్వాత చిక్కపేట ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందారు. 2016లో మురికివాడల అభివృద్ధి మండలి చైర్మన్‌గాను వ్యవహరించారు. ఆయన కుమారుడు యువరాజ్ కార్పొరేటర్‌గా పని చేశారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతగా దేవరాజ్‌కు పేరుంది. దేవరాజ్ జన్మదినాన్ని ఆడంబరంగా జరపాలని వారం రోజులనుంచి చిక్కపేట, జేసీ రోడ్డుతోపాటు నగరంలోని వివిధ ప్రాంతాలలో హోర్డింగ్‌లు ఏర్పాటు చేశారు. మంగళవారం మైసూరు నుంచి దేవరాజ్ భౌతిక కాయాన్ని నగరానికి తీసుకొచ్చారు. విక్టోరియా ఆసుపత్రి ఎదురుగా ఉండే ఆయన నివాసం వద్ద ఉంచారు. సీఎం సిద్ధరామయ్య, డీసీఎం డీకే శివకుమార్, మంత్రి జమీర్ అహ్మద్ సహా పలువురు ప్రముఖనేతలు తరలివచ్చి నివాళి అర్పించారు. బుధవారం రామనగర జిల్లా కనకపుర తాలూకా సోమనహళ్ళిలో అంత్యక్రియలు జరపనున్నట్లు భార్య మమత, కుటుంబసభ్యులు తెలిపారు.



ఆర్‌వీ దేవరాజ్ (ఫైల్)

నాటుకోడి, చికెన్ సూప్‌కే ప్రాధాన్యం

● సీఎంపై హడగలి ఎమ్మెల్యే కృష్ణ నాయక్ ఆగ్రహం ● రైతుల కష్టాలు మరిచిపోయారంటూ ధ్వజం

హొస్పేట్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి) రాష్ట్రంలో రైతులు తీవ్రఇబ్బందుల్లో ఉంటే సీఎం, డీసీఎం మాత్రం ఒకరి ఇంట్లో మరొకరు నాటు కోడి, చికెన్‌సూప్‌లు తింటూ కాలం గడుపుతున్నారని హడగలి ఎమ్మెల్యే కృష్ణ నాయక్ మండిపడ్డారు. మంగళవారం రైతు సమస్యలపై నగరంలోని వడగట్టి ఆంజనేయగుడి నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు బీజేపీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. తుంగభద్ర డ్యాం నుంచి రెండో పంటకు నీటి విడుదల, మొక్కజొన్న, కొనుగోలు ప్రారంభం, చక్కెర కర్మాగారం, ఏర్పాటు వంటి కీలక డిమాండ్లపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఉదయం అల్పాహారంలో నాస్ట చికెన్ సూప్, రాత్రి ముద్ద, చికెన్ సూప్ తినడంపై ప్రచారం చేసుకుంటున్నారు కానీ రాష్ట్ర పరిపాలన వారికి పట్టడం లేదన్నారు. రైతుల కడుపు మంట, గిట్టుబాటు ధరలు లేక రైతులు పడుతున్న కష్టాలు వారికి కనబడవు అన్నారు. రైతులను ఆదుకోవాలని తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ ర్యాలీలో బీజేపీ నాయకులు కరుణాకర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రేణుకాచార్య, నగర మండలి అధ్యక్షుడు రూపేష్‌కుమార్, ఉపాధ్యక్షుడు జీవరత్న, అయ్యాళ్లి తిమ్మప్ప, సాలి సిద్ధయ్య తదితరులు పాల్గొన్నారు.



హొస్పేట్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు



తుంగభద్ర నీటి మట్టం : 1633 అడుగులు

	ప్రస్తుతం	గత ఏడాది
నీటి మట్టం (అడుగులు)	1622.63	1629.72
ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు)	1,523	2,783
ఔట్ ఫ్లో (క్యూసెక్కులు)	7,301	5,563
నీటి నిల్వ (టీఎంసీలు)	69.02	93.02

నేడు జిల్లాకు మంత్రి సంతోష్‌లాడ్



బళ్లారి సిటీ, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): కార్మిక మంత్రి , దార్వాడ్ జిల్లా ఇన్ చార్జిమంత్రి సంతోష్‌లాడ్ బుధవారం జిల్లాలో పలు కార్యక్రమాల్లో పాల్గొనను న్నారు. ఉదయం బెంగ ళూరు నుంచి బయలుదేరి తోరణగల్లు జిందాల్ విమా నాశ్రయానికి చేరుకుం టారు. సండూర్ తాలూకాలోని విఠలాపూర్‌లో నిర్వ హించే సండూర్ సంకల్ప సమర్పణ సమావేశంలో పాల్గొంటారు. అనంతరం కార్యకర్తలతో సమావేశం అయి పార్టీపై చర్చిస్తారు. పెండింగ్ పనులపై అధికారులతో చర్చించి తగిన నిర్ణయాలు తీసు కోనున్నారు. గతంలో ప్రారంభం అయి పూర్తి కాని పనులను అధికారులతో చర్చించి సమీక్షిస్తారు. సాయంత్రం 5గంటలకు తోరణగల్‌లోని జిందాల్ చేరుకుని బెంగళూరుకు బయలుదేరుతారని ఆయన వ్యక్తిగత కార్యదర్శి తెలిపారు.

నెలలోపే ఆక్రమణలన్నీ తొలగించాలి

● పట్టణాభివృద్ధి శాఖ మంత్రి సురేష్ ఆదేశం ● పనుల జాప్యంపై అధికారులపై ఆగ్రహం



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి బీఎస్ సురేష్

బళ్లారి, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): నగరంలో ప్రభుత్వ భూములు, రోడ్లు, పార్కుల్లో ఉన్న ఆక్రమణలను నెలలోపే తొల గించాలని పట్టణాభివృద్ధి, పట్టణ ప్రణాళిక శాఖ మంత్రి బీఎస్ సురేష్ ఆ శాఖ అధికారులకు ఆదేశించారు. మంగళవారం నగ రంలోని కొత్త జిల్లా పరిపాలన భవనంలో ఆడిటోరియంలో పట్ట ణాభివృద్ధి శాఖ నిర్వహించిన ప్రగతి సమీక్ష సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. నగరంలో ప్రభుత్వ భూములు, రోడ్లు, పార్కుల్లో జరుగుతున్న ఆక్రమణలను ఒక నెలలోపు తొలగించాలని స్పష్టంగా ఆదేశించారు. భూ కబ్జాదారు లపై కోర్టుల్లో సమర్థవంతంగా వాదించడానికి న్యాయవాదులను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. నగర ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని మంత్రి హెచ్చరించారు. కలుషిత నీటి సరఫరా కేసుల్లో సంబంధిత అధికారు లపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు. వాణిజ్య భవనాల నుంచి పన్ను వసూ ళ్లను పెంచాలని పెద్ద మొత్తంలో బకాయిలు ఉన్న యజమానులపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇళ్లపేరుతో వ్యాపారం చేసు కుంటున్న దుకాణాలపై తప్పనిసరిగా కమర్షియల్ పన్ను విధించాలన్నారు. అమృత్ 2.0 పథకంలో పార్కులు, సరస్సుల పునరుద్ధరణ పనులను వేగ వంతం చేయాలని కోరారు. ఈ ఖాతా ప్రచారాన్ని జోరుగా నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి అధికారి వార్డులను ప్రత్యక్షంగా సందర్శించి ప్రజల సమస్యలు తెలుసుకోవాలని, ఇందుకోసం కమిషనర్లతో ప్రత్యేక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వీధి కుక్కలకు జనన నియంత్రణ చర్యలు, వీధి పశువులను గోశాలలకు తరలించాలన్నారు, పేదల కోసం ఏర్పాటు చేసిన ఇందిరా క్యాంటీన్లు మూసివేయరాదని, కాంట్రాక్టర్లకు బకాయిలు ఉంటే వెంటనే చెల్లించాలని ఆదేశించారు. బళ్లారి నగర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ అత్యవసరమని దానిని త్వరగా రూపొందించి, ఆమోదించాలన్నారు. రూ. 127 కోట్లతో ఎంజీఎన్‌వీపై పనులు, రూ 25 కోట్లతో అలీపూర్, బండిహట్టి సరస్సుల అభివృద్ధికి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశిం చారు. 200 ఎకరాల్లో ఆధునిక సౌకర్యాలతో లేఅవుట్ నిర్మాణానికి అర్బన్ డెవ లప్‌మెంట్ అథారిటీకి మార్గనిర్దేశం చేశారు.

టెండర్లు పూర్తైనా ప్రారంభం కాని పనులు

గత ఆగస్టులో రూ. 14.57 కోట్ల విలువైన 131 పనులకు టెండర్ పూర్తయినా ఇప్పటికీ పనులు కాలేదని మంత్రి అసంతృప్తి వ్యక్తం చేస్తు ఆగ్రహం వ్యక్తం చేశారు. 10 రోజుల్లో వర్క్ ఆర్డర్లు జారీ 11వ తేదీ నుంచి పనులు ప్రారంభిం చాలని, లేకపోతే పంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

అదనపు గ్రాంట్లను వినియోగించలేరా..

రూ.200 కోట్ల అదనపు గ్రాంట్ ఇచ్చినా అధికారులు సక్రమంగా వినియోగిం చకపోవడం విచారకరమని మంత్రి విమర్శించారు. బోర్‌వెల్లు, పార్కులు, సర స్సుల అభివృద్ధికి నిధులు ఉన్నప్పటికీ ఎందుకు పనులు చేపట్టలేదని ప్రశ్నించారు. పట్టణాభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమా వేశంలో ఎంపీ తుకారం, ఎమ్మెల్యేలు బి. నాగేంద్ర, నారా భరత్‌రెడ్డి, మేయర్ పి. గాదెప్ప, బుడా చైర్మన్ జేఎస్, ఆంజనేయులు, డిప్యూటీ మేయర్ మోబినా, జిల్లా కలెక్టర్ నాగేంద్రప్రసాద్, కార్పొరేషన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

గోడను ఢీ కొన్న బైకు.. ఇద్దరు యువకుల మృతి

సిరుగుప్ప, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): వంతెన గోడను ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం చెందారు. సిరుగుప్ప తాలూకాలోని నిట్టూరు గ్రామం వద్ద మంగళవారం ప్రమాదం చోటు చేసుకుంది. టెక్కలకోట సీఐ తెలిపిన వివరాల మేరకు కెంచనగుడ్డ గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు శివకుమార్ (17), శ్రీకాంత్ (18) ద్విచక్రవాహనంలో కెంచనగుడ్డ నుంచి మన్నూరు సూగూరు గ్రామానికి వెళ్తుండగా గోడను ఢీ కొట్టింది. నిట్టూరు గ్రామం వద్ద బైకు అదుపు తప్పి పక్కనే వున్న వంతెన గోడను ఢీకొంది. దీంతో బైక్ అదుపు తప్పి ఇద్దరూ కింద పడ్డారు. తీవ్ర గాయాలతో వారిద్దరూ అక్కడికక్కడే మృతి చెందినట్లు సీఐ చందనగోపాల్ తెలిపారు. అతి వేగమే ప్రమాదానికి కారణమని తెలుస్తోంది. ఈ మేరకు టెక్కలకోట పోలీస్ స్టేషన్‌లో కేసు దాఖలైంది.





ప్రమాదంలో మృతి చెందిన యువకుడు దెబ్బ తిన్న బైక్

హోసూరు జోన్

కాంగ్రెస్ జిల్లా ఇన్‌చార్జ్‌ల నియామకం



ప్రసంగిస్తున్న బెంగళూరు శివాజీనగర్ ఎమ్మెల్యే రిజ్వాన్ అర్షద్

హోసూరు, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి సంస్థాగత ఉద్యమం పేరుతో దేశవ్యాప్తంగా జిల్లాల వారీగా ఇన్‌చార్జులను నియమించి వారి ద్వారా కార్య కర్తల అభిప్రాయాలు ఆలకించి కొత్త జిల్లా అధ్యక్షుడిని నియమించడానికి ఏఐసీసీ చర్యలు చేప ట్టింది. ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభిప్రాయ సేకరణ కార్యక్రమం తమిళనాడులో కూడ కొనసాగుతోంది. బెంగళూరులోని శివాజి నగర్‌కు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే రిజ్వాన్ అర్షద్‌ను కృష్ణగిరి తూర్పు, పశ్చిమ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్‌గా నియమించారు. ఆయన మంగళ వారం హోసూరు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధికారులతో సమావేశమై అభిప్రాయ సేకరణలో పాల్గొన్నారు. తమిళనాడు కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి, కో ఆర్డినేటర్ కృష్ణమూర్తి, తమి ళనాడు కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర గ్రామ వార్డుల పునర్వ్యవస్థీకరణ కమిటీ వార్డు చైర్మెన్ వసంతరాజు, మాజీ ఎమ్మెల్యే మనోహరన్‌లు పాల్గొన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడి నియా మకానికి సంబంధించి పార్టీ నిర్వాహకులను వ్యక్తిగతంగా వారి అభిప్రాయాలను సేకరించారు. అనంతరం ఎమ్మెల్యే రిజ్వాన్ అర్షద్ మీడియాతో మాట్లాడుతూ కృష్ణగిరి జిల్లాలోని 6 అసెంబ్లీ నియోజవర్గాల నుంచి అభిప్రాయాలు సేకరించామన్నారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యమన్నారు.

కెలవరపల్లి కాలువ పునరుద్ధరణ పనులు ప్రారంభం



భూమిపూజ చేసి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వై.ప్రకాశ్

హోసూరు, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): కెలవరపల్లి కాలువల పునరుద్ధరణ పనులు చేప ట్టారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు హోసూరు ఎమ్మెల్యే వై ప్రకాశ్ అధ్యక్షత భూమిపూజ నిర్వహించారు. హోసూరు పంచాయతీ యూనియన్‌లోని కెలవరపల్లి డ్యాం కాలు వల దెబ్బతిన్న ప్రాంతాలను జలవనరుల శాఖ పునరుద్ధరణ పనులకు సిద్ధమైంది. డ్యామ్ కుడి, ఎడమ కాలువలను మరమ్మత్తు పనులు చేపట్టారు. ?సుమారు 90లక్షలు ఖర్చు కానుం దని అంచనా. కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి భాగ్యరాజు, జిల్లా కార్మికుల అభివృద్ధి సంఘం గోపాలకృష్ణన్, ఇతరశాఖల అధికారులు ప్రజలు పాల్గొన్నారు.



ఘనంగా హనుమాన్ పూజలు

హోసూరు, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): నగరంలోని బండాంజనేయస్వామి దేవాయలంలో హనుమద్‌వ్రతం పుర స్కరించుకుని మంగళవారం విశేషపూజలు కొనసాగాయి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు, అన్న దానం నిర్వహించారు. డెంకణీకోట, కెలమంగలం, తళి, బాగ లూరు తదితర ప్రాంతాల ఆలయాలలో పూజలు జరిగాయి. హనుమాన్ నామస్మరణతో ఆలయాలు మార్మోగాయి. రాత్రి నిత్య భజనలు నిర్వహించారు.

పూల ధరలకు రెక్కలు

హోసూరు, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): హోసూరులోని పూల మార్కెట్‌లో పూల విక్ర యాలు జోరుగా సాగుతున్నాయి. ప్రస్తుతం తమిళుల కార్తీకమాసం కొనసాగుతోంది. ఈ నేప థ్యంలో పూలకు డిమాండ్ ఏర్పడింది. మరోవైపు క్రిస్మస్ సమీపిస్తుండడంతో ఆదరణ ఉంది. సంపంగి, గులాబీ పూల ధరలకు రెక్కలొచ్చాయి. స్థానికంగా పండించే పూలు తమిళనాడు మాత్రమే కాక ఇతర రాష్ట్రాలకు కూడా ఎగుమతి అవుతాయి. మరోవైపు శబరిమలై దర్శనం కోసం భక్తులు అయ్యప్ప దీక్ష చేపడుతున్నారు. ఈ కారణంగా పెద్దసంఖ్యలో ప్రజలు మార్కె ట్‌కు వస్తున్నారని వ్యాపారులు తెలిపారు. బంతిపూలు గత వారం కిలో రూ.100 ఉండగా ప్రస్తుతం రూ.180 పలుకుతోంది. రోజాపూలు గత వారం రూ.150 ఉండగా ప్రస్తుతం రూ.250గా ఉంది.



మార్కెట్లో అమ్మకానికి ఉంచిన పూలు

స్కౌట్స్, గైడ్స్ శిక్షణతో విద్యార్థుల్లో క్రమశిక్షణ

● స్కౌట్స్, గైడ్స్ జిల్లా చీఫ్ కమిషనర్ వెంకటేశ్ రామచంద్రప్ప



సమావేశంలో మాట్లాడుతున్న డీడీపీఐ వెంకటేశ్ రామచంద్రప్ప

హోస్పేట్, డిసెంబరు 2, (ఆంధ్రజ్యోతి) విద్యార్థుల్లో స్వీయ క్రమశిక్షణ పెంపొందించడంలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కీలక పాత్ర పోషిస్తోందని పాఠశాల విద్యా శాఖ డిప్యూటీ డైరెక్టర్, స్కౌట్స్, గైడ్స్ జిల్లా చీఫ్ కమిషనర్ వెంకటేశ్ రామచంద్రప్ప పేర్కొన్నారు. మంగళవారం హోసూర్‌లో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి రాష్ట్ర అవార్డు పరీక్షా శిబిరం ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆవార్డు పరీక్ష రాయడం అంటే విద్యార్థులకు విశేష గౌరవం అని నేటి పిల్లలే రేపటి పౌరులు అని చిన్నప్పటి నుంచే శిబిరాలు, సేవా కార్యక్రమాల ద్వారా పిల్లల్లో సేవా భావం, క్రమశిక్షణ పెంపొందించడం స్కౌట్, గైడ్స్ ప్రత్యే కత అని అభినందించారు. ఫీల్డ్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ శేఖ రప్ప మాట్లాడుతూ పాఠ్యాంశంతో పాటు పాఠ్యేతర కార్య క్రమాల్లో పాల్గొనడం వల్ల పిల్లలు మానసిక, శారీరకంగా బలపడతారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అడ్మిని స్ట్రేటర్ శ్రీధర్, ఉపాధ్యక్షురాలు కమలా దీక్షిత్, స్కౌట్స్ జిల్లా కమిషన్ ఎల్. బసవరాజు, గైడ్స్ జిల్లా కమిషనర్ పి. సునంద, జిల్లా కార్యదర్శి కె. రాజశేఖర్, శిక్షణ కమిషన్ ఎ. రేణుక, క్యాంపు నాయకులు నాగరాజ్, అర్కుమహాదేవి తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు సామగ్రి పంపిణీ



కార్మికులకు పనిముట్లు అందజేస్తున్న అధికారులు

కంప్లి, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): పట్టణంలో ఎమ్మెల్యే గణేష్ కార్యాలయంలో కార్మిక శాఖ ద్వారా కూలి కార్మికు లకు ప్రభుత్వం ఇచ్చిన సామగ్రిని ఎమ్మెల్యే గణేష్ ఆధ్వ ర్యంలో అధికారి శివశంకర్ తల్వార్, ఎమ్మెల్యే ఆప్త కార్య దర్శి విరుపాక్షి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కంప్లి తాలుకా కార్మిక శాఖ అధికారి శివశంకర్ తల్వార్ మాట్లా డుతూ కంప్లి తాలుకాలో వివిధ పనులు చేపట్టే కూలి కార్మికులు ఆరు వేల మంది పైగా ఉన్నారు. ఇందులో ప్రతి యేటా సీనియర్ పైన సర్వే చేపట్టి ఆ కూలి కార్మికు లకు అనుగుణంగా సామగ్రిని కార్మికశాఖ ద్వారా వచ్చే పనిముట్లను అందిస్తామని తెలిపారు. ఈ యేడాది తాలు కాలో 150 మందికి పైగా పనిముట్లు అందించామని తెలి పారు. ఈ యేడాది తాలుకాలో 150 మందికి పైగా పని ముట్లు అందించామని తెలిపారు. ఈ సందర్భంగా కూలి కార్మిక సంఘం రాజ్యాధ్యక్షులు శివకుమార్ గౌడ విలేఖరు లతో మాట్లాడుతూ కార్మిక శాఖ రాష్ట్రంలో ప్రతి యేటా కూలీ కార్మికులకు అనుగుణంగా పనిముట్లను అంది స్తారు కానీ ఆ పనిముట్లు నాణ్యత లేక కార్మికులు ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. కనుక మున్ముందు ప్రజాప్రతి నిధులు ఈ కూలీ కార్మికులకు జరుగుతున్న అన్యాయం విషయంపై దృష్టిసారించి పనిముట్లు పద లోగా వారి ఖాతాలో మొత్తాన్ని జమ చేసినట్లయితే వారికి అనుగుణంగా బయట పనిముట్లు కొనుగోలు చేసుకుని కూలీ చేసుకుంటూ ముందుకు వెళతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్నూరుసాబ్, నాగరాజు, శాంతప్ప, పూజారి పంపాపతి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఎంకు ఉద్యోగ విరమణ సన్మానం

సిరుగుప్ప, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): ముఖ్య ఉపాధ్యా యుడు శ్రీధర్ సేవలు అమోఘమని విద్యాశాఖ అధికారి గుర్రప్ప అన్నారు. మంగళవారం సిరుగుప్ప పట్టణం నీల కంఠేశ్వరాలయంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ముఖ్య ఉపాధ్యాయులు శ్రీధర్‌కు వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విద్యాశాఖాధికారి గుర్రప్ప మాట్లాడుతూ 31 యేళ్ల పాటు శ్రీధర్ ఉత్తమ సేవలు అందించారని కొని యాడారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు బీఎం సతీష్ మాట్లాడుతూ శ్రీధర్‌లా ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు శ్రమిస్తే విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుకెళతార న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు నింగప్ప, ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్య క్షులు ఉచ్చీరప్ప, మాజీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు లింగరాజురెడ్డి, ప్రముఖులు అరుణ ప్రతాప్‌రెడ్డి, ప్రహల్లా దరావు, మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.



ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్ దంపతులను సన్మానిస్తున్న విద్యాశాఖ అధికారి గుర్రప్ప, అధికారులు



పూజలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు బోయపాటి విష్ణువర్ధన్

డీకే శివకుమార్ సీఎం కావాలని పూజలు

బళ్లారిరూరల్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): డీకే శివకుమార్ సీఎం కావాలని కాంగ్రెస్ నాయకులు పూజలు నిర్వహించారు. మంగళవారం బళ్లారి విద్యానగర్ అభయాంజనేయస్వామి ఆలయంలో బళ్లారి జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బోయపాటి విష్ణువర్ధన్ మంగళవారం అయ్య ప్పస్వామి మాలధారణ చేపట్టారు. ఈ మండల దీక్ష కార్యక్రమంలో ఉపము ఖ్యమంత్రి డీకే శివకుమార్ సీయం కావాలని ఆలయంలో స్వామివారికి అభిషేకం, అర్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి, రాంబాబు, మేయర్ గాదెప్ప, లిక్కర్ అధ్యక్షుడు ముండ్రిగి నాగరాజు, మాజీ మేయర్ రాజేశ్వరి, కేపీసీసీ అధికారులు వెంకటేష్, బళ్లారి జిల్లా కాంగ్రెస్ కమిటీ సంఘటన కార్మికులు విభాగం జిల్లా అధ్యక్షులు అలివేలు సురేష్ రమణ గురుస్వామి మంజు యోగి రమేష్‌రెడ్డి పలువులు పాల్గొన్నారు.

స్టేట్ బ్యాంక్ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు



మాట్లాడుతున్న బ్యాంక్ మేనేజర్ అలోక్‌చంద్ర

బళ్లారి సిటీ, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): నగరంలోని రైల్వే స్టేషన్ ఎదు రుగా ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో మంగళవారం ఉచిత ఆరోగ్య తనిఖీ శిబిరాన్ని బ్యాంక్ మేనేజర్ అలోక్‌చంద్ర, బ్రాంచ్ మేనేజర్ మధుశే ఖర్ జ్యోతివెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యాన్ని ఇచ్చే వ్యక్తి తర్వాత దేవుడిని రెండవ దేవుడిగా పరి గణిస్తారని చెప్పారు. బ్యాంకు సిబ్బంది నిత్యం విధుల్లో బిజీగా ఉంటారని, అందువల్లే రెడ్‌క్రాస్ సహకారంతో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలి పారు. ఈసందర్భంగా ఆర్థోపెడిక్, ప్రసూతి వైద్యులు, చెవి, ముక్కు, గొంతు నిపుణులు, వైద్య నిపుణులు పాల్గొన్నారు. మెయిన్ బ్రాంచ్‌లోని 200 మందికి పైగా ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.

వ్యాపార అవకాశాలపై అవగాహన



సదస్సులో పాల్గొన్న కళాశాల అధ్యక్షుడు నరేంద్ర బాబు తదితరులు

బళ్లారి సిటీ, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): సంస్థ వ్యవస్థాపకులు వ్యాపారంలో అవకాశాలు, మెలకువలు తప్పనిసరిగా తెలుసుకోవాలని అల్లం కరిబసప్ప ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజెమెంట్ కళాశాల అధ్యక్షుడు నరేంద్ర బాబు అన్నారు. మంగళవారం నగరంలోని కంటోన్మెంట్‌లోని వీరశైవ విద్యావర్ధక సంఘం ఆధ్వర్యంలో కళాశాలలో ర్యాంప్ పథకం కింద వ్యాపార అభివృద్ధి సేవా ప్రదాతల పథకంపై ఒక రోజు అవగహన కార్యక్రమం నిర్వ హించారు. కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. వ్యాపార ప్రణాళిక తయారీలో సహకారం, సాంకేతిక నవీకరణ, నాణ్యత ధ్రువీకరణకు మద్దతు చెల్లింపుల్లో జాప్యం వల్ల కలిగే సమస్యలు బ్రాండింగ్ ఎగుమతి ప్రమోషన్ గురించి వారు చర్చించారు. ఈవర్క్‌షాప్ బిజినెస్ డెవలప్ మెంట్ సర్వీస్ ప్రొవైడర్(బీడీఎస్‌పీ) సౌకర్యాలు , విజయగాథల గురించి అవగాహన పెంచిందన్నారు. ఈసందర్భంగా జిల్లాపారిశ్రామిక కేంద్రం జాయింట్ డైరెక్టర్ సోమశేఖర్, అల్లం కరిబసప్ప, మేనేజ్‌మెంట్ డైరెక్టర్ గోపి, ప్రొఫెసర్ శైలజ, ఎంసీఏ విభాగం హెచ్‌డీఓ సత్యనారాయణ. తిమ్మనగౌడ, మంజునాథ్, శివానంద, శిక్షణఅధికారి వినోద్ కుమార్ః తదితరులున్నారు.

చురుగ్గా రోడ్డు వెడల్పు పనులు



శంకరబండ గ్రామంలో సాగుతున్న రోడ్డు పనులు

బళ్లారి రూరల్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): బళ్లారి తాలుకాలోని శంకర బండ గ్రామంలో రోడ్డు వెడల్పు పనులు చురుగ్గా సాగుతున్నాయి. బళ్లారి నుంచి ఆంధ్ర సరిహద్దు వరకు రోడ్డు వెడల్పు పనులు జరుగుతున్న సంగతి తెలిసిందే. కొద్దిరోజులుగా శంకరబండ గ్రామంలో పనులు నిలిచిపోయాయి. అయితే సోమవారం నుంచి పనులు సాగుతున్నాయి. రోడ్డుకు ఇరువైపులా అడ్డంగా ఉన్న దుకాణాలను తొలగించి రోడ్డు వెడల్పు పనులు సాగిస్తు న్నారు. పలు అక్రమ కట్టడాలు, దుకాణాలను ఎక్స్‌కవేటర్ సాయంతో తొలగించారు.

సవితా సమాజ్ జిల్లా అధ్యక్షుడిగా నారాయణస్వామి




నారాయణకు ధ్రువీకరణ పత్రాన్ని అందజేస్తున్న రాష్ట్ర సభ్యుడు తిప్పన్న

బళ్లారి సిటీ/రూరల్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): జిల్లా సవితా సమాజ్ నూతన అధ్యక్షుడిగా నారాయణస్వామి ఎంపికయ్యారు. మంగళవారం నగ రంలోని కౌల్‌బజార్ సమీపంలోని సవితా సమాజ్ కమ్యూనిటీ హాల్లో నిర్వ హించిన కార్యక్రమంలో కర్ణాటక రాష్ట్ర సవితా సమాజ్ కార్యనిర్వాహక కమిటీ సభ్యుడు హెచ్.తిప్పన్న నూతన అధ్యక్షుడు నారాయణస్వామికి ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా నూతన నారాయణ స్వామి మాట్లాడుతూ తమ బృందం సహకారంతో నాయకుల మార్గదర్శక త్వంలో రాబోయే రోజుల్లో సమాజ అభివృద్ధి కోసం శక్తికి మించి పనిచేస్తా నన్నారు. తన పదవీ స్వీకారోత్సవానికి హాజరైన సభ్యులందరికీ ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా తాలూకా అధ్యక్షుడు ఆర్.శేఖన్న, నగర అధ్యక్షుడు ఉమేశ్, జిల్లానాయకులు జానకిరామ్, రాము, బాలకృష్ణ, వెంకటేశ్, దేవన్న, నగేశ్, తిప్పేస్వామి, శివకుమార్, భాస్కర్, అశోక్ కుమార్, రామకృష్ణ, అయ్యప్ప, హనుమంతరాయుడు, పలువురు నాయకులు, వీరేంద్ర, సిరుగుప్ప సన్నతిమ్మప్ప, పాండురంగప్ప, సన్న తిప్పే స్వామి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నేటి ప్రముఖులు

పోర్ట్రైట్ ఆర్టిస్ట్ కే.శే. శంకరనారాయణ కామ్...

బాబూ రాజేంద్రప్రసాద్ (జయంతి)



దేశ తొలి రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ 1884 డిసెంబరు 3న బిహార్ రాష్ట్రం శివాన్ జిల్లా జెర్దాయ్ గ్రామంలో జన్మించారు. 1950 నుంచి 1962 వరకు రాష్ట్రపతి హోదాలో కొనసాగారు. అంతకుముందు స్వాతంత్ర్య పోరాటంలో ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొని జైలుశిక్ష అనుభవించారు. స్వాతంత్ర్యానంతరం రాజ్యాంగ ముసాయిదా తయారీ సంఘానికి అధ్యక్షత వహించారు. తదుపరి రాజ్యాంగ పరిషత్ ద్వారా 1950లో తొలి రాష్ట్రపతిగా ఎన్నుకోబడ్డారు. ఉన్నత పదవులలో ఉన్న వారు స్వతంత్రంగా వ్యవహరించేందుకు కాంగ్రెస్ పార్టీ రాజకీయాలనుంచి వైదొలగి కొత్త సంప్రదాయాన్ని నెలకొల్పారు. నేటికీ ఇదే విధానం కొనసాగుతోంది. అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూకు పలు సందర్భాలలో సలహాలిచ్చారు. 1957లో రెండోసారి రాష్ట్రపతిగా ఎన్నిక కావడం ద్వారా చరిత్ర సృష్టించారు. కాగా ఆయన సాహిత్యంలోనూ తన ప్రతిభ చాటుకోవడం గమనార్హం. 1963 ఫిబ్రవరి 28న కన్నుమూశారు.

బందా కనకలింగేశ్వరరావు (వర్ధంతి)



సుప్రసిద్ధ రంగస్థల, సినిమా నటుడు బందా కనకలింగేశ్వరరావు 1907 జనవరి 20న కృష్ణా జిల్లా ఆటపాక గ్రామంలో జన్మించారు. ఏలూరులో 1938లో నాటక కళాశాలను ప్రారంభించి పలువురు నటులకు శిక్షణ ఇచ్చారు. ప్రభాత్ థియేటర్‌ను స్థాపించి నాటక ప్రయోక్తగా పలు నూతన ప్రదర్శన రీతులను ప్రవేశ పెట్టారు. తొలితరం సినిమాలు బాలనాగమ్మ, సారంగధర, పాదుకా పట్టాభిషేకం తదితర సినిమాలలో నటించారు. ఆకాశవాణిలోనూ నాటక ప్రయోక్తగా నాటకాలు ప్రదర్శించారు. కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు, రాష్ట్రపతి అవార్డు తదితర గౌరవాలు అందుకున్నారు. 1968 డిసెంబరు 3న కన్నుమూశారు. ఆయన గౌరవార్థం ఆటపాక గ్రామంలో శిలావిగ్రహం ఏర్పాటు చేశారు.

దేవానంద్ (వర్ధంతి)



ప్రముఖ హిందీ సినీనటుడు, దర్శక నిర్మాత దేవానంద్ 1923 సెప్టెంబరు 26న పంజాబ్ రాష్ట్రం గురుదాస్‌పూర్ జిల్లా శకర్‌గర్ ప్రాంతంలో జన్మించారు. ఆరు దశాబ్దాలకుపైగా 114 సినిమాలలో నటించారు. సినీరంగంలో ఎవర్‌గ్రీన్ రొమాంటిక్, హ్యాండ్‌సమ్ నటుడిగా నిలిచారు. ఉత్తమ నటుడిగా ఫిల్మ్‌ఫేర్, దాదాసాహెబ్ ఫాల్కే తదితర పురస్కారాలు అందుకున్నారు. అతను నటించిన 'గైడ్' సినిమా ఆస్కార్‌కు ప్రవేశించడం విశేషం. 2011 డిసెంబరు 3న కన్నుమూశారు. అప్పుడప్పుడు హాలీవుడ్ హీరో గ్రెగరీ పెక్‌తో ఆయనను అభిమానులు పోల్చేవారు. కాగా దేశ సినీరంగం వందేళ్ల సందర్భంగా ఆయన పేరిట ప్రత్యేక పోస్టల్‌స్టాంప్ విడుదల చేశారు.

పెట్టుబడులకై ఐపీఓలోకి ఏకస్

బెంగళూరు, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): ఏకస్ లిమిటెడ్ సంస్థ పెట్టుబడుల సాధనకోసం ఐపీఓలోకి వెళ్లనుంది. మంగళవారం నగరంలో జరిగిన కార్యక్రమంలో కంపెనీ సీఈఓ, ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ అరవింద్ ఎస్ మెల్లిగెరె ప్రకటించారు. ఈనెల 3న ప్రారంభమై 5న శుక్రవారంతో ముగియనుందన్నారు. 670 కోట్ల రూపాయల విలువైన 2.03 కోట్ల ఈక్విటీషేర్లను విక్రయిస్తున్నామన్నారు. ప్రతి షేర్ రూ.118 -124 మధ్యన ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఏరోస్పేస్ ప్రెసిడెంట్ మహ్మద్ బౌజిరి, ఏకస్ ఎండీ రాజీవ్‌కౌర్, సీఎఫ్ఓ దినేశ్ అయ్యర్, వీపీ హరీశ్‌భాంగ్ పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్లకు అనువైన నివాసాలు

బెంగళూరు, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): సీనియర్ సిటిజన్లకు అనువైన నివాసాలు ఏర్పాటు చేసేందుకు సిరిన్ కమ్యూనిటీస్ ప్రత్యేక ప్రాజెక్టును సిద్ధం చేస్తున్నట్టు కో-ఫౌండర్ సీఈఓ రాజ్‌గోపాల్ ప్రకటించారు. బెంగళూరులో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బూదిగెరె ప్రాంతంలో సీనియర్ సిటిజన్లు నివసించేలా, సమగ్రమైన మౌలిక సదుపాయాలకు అనుగుణంగా గార్డెన్‌సిటీ రియాలిటీ ద్వారా ఏర్పాటు చేస్తున్నామన్నారు. గార్డెన్‌సిటీ ఎండీ మురళి కృష్ణన్, సీఈఓ అశిష్‌బాసిన్‌లు పాల్గొన్నారు. రూ.300 కోట్లతో ప్రాజెక్టును సిద్ధం చేస్తున్నామన్నారు.

ప్రైవేటు బస్సు బోల్తా

» మహిళ మృతి, పలువురికి గాయాలు

శ్రీనివాసపురం, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): బద్వేలు నుంచి బెంగళూరుకు వస్తున్న ప్రైవేట్ హరిత ట్రావెల్స్ బస్సు డివైడర్‌ను ఢీ కొని అదుపు తప్పి బోల్తా పడింది. శ్రీనివాసపుర తాలూకా మంచినీళ్లకోటె గ్రామం వద్ద మంగళవారం తెల్లవారుజామున సుమారు 3 గంటలకు బస్సు అదుపు తప్పి ప్రమాదానికి గురైంది. ఘటనా స్థలంలో ప్రొద్దుటూరుకు చెందిన అనిత (58) మృతి చెందింది. పదిమందికిపైగా ప్రయాణీకులు గాయపడ్డారు. క్షతగాత్రులను మదనపల్లి, శ్రీనివాసపుర, కోలారు ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించారు. ఘటనా స్థలాన్ని రాయల్పాడు పోలీసులు పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.



బోల్తా పడిన బస్సు



ముళబాగిలు పంచముఖి ఆంజనేయుడు



విల్సన్ గార్డెన్‌లో ఆంజనేయుడు



భూరగమాకలహళ్ళిలో అలంకరణ



చేళూరు తాలూకాలో వెన్న అలంకరణ



విజయపురలో

జై హనుమాన్..!

» ఆలయాల్లో భక్తిశ్రద్ధలతో హనుమద్‌వ్రతం

బెంగళూరు, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): బెంగళూరు నగర వ్యాప్తంగా మంగళవారం ఆంజనేయుడి ఆలయాలు భక్తుల హనుమాన్ నినాదాలతో మార్మోగాయి.

ముళబాగిలులో..

ముళబాగిలు: నగరంలోని పురాణ ప్రసిద్ధ పంచముఖి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచామృతాభిషేకం, విశేష పుష్పాలంకరణ చేశారు. అర్చకులు శేషాద్రి నేతృత్వంలో కైంకర్యాలు కొనసాగాయి. హనుమాన్ వ్యాయామశాల గురువు కృష్ణప్ప, ఆలయ కమిటీ అధ్యక్షుడు, నగరసభ సభ్యుడు గరడి శంకర్, కార్యదర్శి ఉమాశంకర్ తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించారు. ముళబాగిలు గుణిగుంట పాళ్యలోని పురాణ ప్రసిద్ధ ఆది హనుమంతరాయస్వామి ఆలయంలో హనుమద్‌వ్రతం సందర్భంగా విశేషపూజలు, హోమాలు సాగాయి. పాదరాజమఠం మఠాధిపతి 108 సజయనిధి స్వామిజీ సాన్నిధ్యం వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శేషాద్రి నేతృత్వంలో పూజాకైంకర్యాలు కొనసాగాయి. ప్రత్యేక పూజల్లో మాజీ స్పీకర్ కేఆర్ రమేశ్ కుమార్, మాజీ మంత్రి నాగేశ్, ముళబాగిలు ఎమ్మెల్యే సమృద్ధి మంజునాథ్, కోలారు ఎమ్మెల్యే కొత్తూరు మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

చేళూరు తాలూకాలో...

చేళూరు: చేళూరు తాలూకా పరిధిలో ఆంజనేయ స్వామి ఆలయాలలో హనుమద్ వ్రతం సందర్భంగా విశేషపూజలు కొనసాగాయి. ప్రత్యేకించి 20 కేజీల వెన్నతో స్వామివారికి అలంకరణ చేశారు. సోమనాథపురం, చాకవేలు, చిన్నగానపల్లి, చిలకలనేర్పు, ఏనిగదలెల తదితర గ్రామాల ఆలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

అరికెరెలో వీరాంజనేయస్వామి బ్రహ్మరథోత్సవం

బొమ్మనహళ్ళి: హనుమద్‌వ్రతం సందర్భంగా అరికెరెలోని పురాతన వీరాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి హోమం, శాంతిహోమం అనంతరం నూతన రథంపై స్వామివారిని కొలువు దీర్చారు. పురవీధులలో ఊరేగించారు. ఊరి పండుగలో భాగంగా భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. హుళిమావు, హొంగసంద్ర, బీటీఎం లే అవుట్ తదితర



శిడ్లఘట్ట చౌడసంద్రలో...

ప్రాంతాల ప్రజలు రథోత్సవంలో పాల్గొన్నారు. రథోత్సవంలో ఎమ్మెల్యే సతీశ్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ పురుషోత్తమ్, మురళి, భాగ్యలక్ష్మి మురళి, స్థానిక కాంగ్రెస్ నాయకుడు లోకేశ్‌రెడ్డి, ఉమాపతి శ్రీనివాస్‌గౌడ, గ్రామపెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్యాలెండర్ ఆవిష్కరించి లడ్డూ ప్రసాదం పంపిణీ చేశారు. మూడు రోజులపాటు ప్రత్యేక ఉత్సవాలు కొనసాగనున్నాయి.

శిడ్లఘట్టలో...

శిడ్లఘట్ట: శిడ్లఘట్ట తాలూకా చౌడసంద్ర గ్రామంలో పురాతన 800 సంవత్సరాలనాటి కుమారవ్యాసరాయర కాలంలో నిర్మించిన ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం హనుమద్‌వ్రతం వేడుకలు సాగాయి. పంచామృతాభిషేకం, హోమం, పూర్ణాహుతి, అలంకార సేవ, అష్టోత్తర సేవ తదితర కైంకర్యాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ కమిటీ కార్యదర్శి దేవరాజ్, తహసీల్దార్ గగనసింధు, గ్రేడ్2 తహసీల్దార్ మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలు సంస్కృతికి ఆధారస్తంభాలు

మహదేవపుర: ఆలయాలు మన సంస్కృతికి బలమైన ఆధారస్తంభాలని మాజీ మంత్రి అరవింద లింబావళి పేర్కొన్నారు. బిదరహళ్ళి, బసవనపుర, కాడుగూడి సహా వివిధ ఆంజనేయస్వామి ఆలయాల పూజల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మైరాడ, ఆశ్రయ హస్త ట్రస్టు సహకారంతో బిదరహళ్ళిలోని ఆంజనేయస్వామి ఆలయానికి అనుబంధమైన కాశిబావి కల్యాణి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. కోనేరులో పూడిక కారణంగా నీటి వాడకానికి ఇబ్బందిగా ఉందని గుర్తించి అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు. ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. రూరల్ హోబళి బీజేపీ అధ్యక్షుడు హరాడి పిళ్ళప్ప, ప్రముఖులు నటరాజ్, రాజేశ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



ప్రసాదం పంపిణీ చేస్తున్న మాజీ మంత్రి లింబావళి



అరికెరె విశేషపూజల్లో స్థానిక ప్రముఖులు



మాజీ స్పీకర్ రమేశ్‌కుమార్ తదితరులు



బాగేపల్లిలో



గుణిగంటపాళ్యలో

ప్రపంచ మానవభాష.. సంగీతం

» నాడోజ హంప నాగరాజయ్య

బెంగళూరు, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ప్రపంచంలో వేలాది భాషలు ఉన్నాయని కానీ సంగీతం అనేది విశ్వమానవ భాషగా ఉందని ప్రముఖ సాహితీవేత్త నాడోజ హంప నాగరాజయ్య అభిప్రాయపడ్డారు. కన్నడ సాహిత్య పరిషత్‌లో విశ్వమానవ సంగీత యాన పేరిట ప్రత్యేక కార్యక్రమం జరిగింది. సంస్థ అధ్యక్షులు ఎం ఖాసీం మల్లిగెమడుగు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షత వహించిన హంప నాగరాజయ్య మాట్లాడుతూ ఏ భాషకైనా సరిహద్దులు ఉంటాయని కానీ సంగీతమనే భాషకు ఎల్లలు లేవన్నారు. ప్రపంచ సంస్థ తొలిసభలో ప్రముఖ గాయని ఎంఎస్ సుబ్బలక్ష్మి పురందరదాసు రచించిన ఆడిసిదళు యశోధ అనే కన్నడ పాట ఆలపించారన్నారు. వివిధ దేశాలకు చెందిన ప్రతినిధులు కన్నడపాటను ఎంతగానో మెచ్చుకున్నారన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కన్నడ అధ్యాపకులు రుద్రేష్ అదరంగి మాట్లాడుతూ కనకదాస తత్వపదాల అధ్యయన కేంద్రం అధ్యక్షులు కాత చిక్కణ్ణ రాసిన ఎన్నో పాటలకు ఖాసీం మల్లిగెమడుగు లయబద్ధంగా సంగీతాన్ని సమకూర్చారన్నారు రాగ సంయోజనం ద్వారా కాతా చిక్కణ్ణ పాటలకు మరింత సౌందర్యం తెచ్చాయని అభివర్ణించారు. కేవలం పెద్దలే కాకుండా పిల్లలు కూడా వినేందుకు ఇంపుగా పాడేందుకు వీలుగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఖాసీం మల్లిగెమడుగు ఆలపించిన పాటలు అద్భుతమనిపించాయి. పలువురు విద్వాంసులకు పురస్కారాలను ప్రధానం చేశారు. కార్యక్రమంలో కాత చిక్కణ్ణతో పాటు కన్నడ సంస్కృతి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ చంద్రశేఖర్, కర్ణాటక సంగీత నృత్య అకాడమీ రిజిస్ట్రార్ ఎస్ నరేంద్ర బాబు సహా పలువురు సంగీతాభిమానులు భాగస్వాములయ్యారు.



పురస్కార పత్రాలతో బాలగాయకులు

మహిళా పారిశ్రామికవేత్తలతో వికసిత భారత్

బెంగళూరు, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): వికసిత భారత్‌లో భాగంగా మహిళా పారిశ్రామికవేత్తల భాగస్వామ్యం పెరగాలని ఉమెన్ ఇన్ క్లౌడ్ కో-ఫౌండర్ చైత్ర వేదులపల్లి అభిప్రాయపడ్డారు. సైబర్ రీ సైలెంట్, వికసిత భారత్, ఉమెన్ ఉన్ క్లౌడ్, గ్లోబల్ ఎకనమిక్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. భారత్ సైబర్ సురక్షా మిషన్ ఒక మిలి యన్ మంది వృత్తి నిపుణులు, వంద యూనివర్సిటీల ద్వారా 100 మిలియన్ భారతీయులకు డిజిటల్ రంగంలో అవగాహన కల్పించేదిశగా నైపుణ్యత నేర్పదలిచామన్నారు. కార్యక్రమంలో ఇండియా అండ్ సార్క్ వైస్‌ప్రెసిడెంట్ ఎండీ సందీప్ బంబురె, ఆర్‌వీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ కేఎన్ సుబ్ర మణ్య, మైక్రోసాఫ్ట్ మాజీ ఎగ్జిక్యూటివ్ మైఖేల్ ప్రాటి తదితరులు పాల్గొన్నారు.



వివిధ రంగాల ప్రముఖులు

రెండేళ్లలో ఐఐసీ 500 సంస్థలకు విస్తరణ



ఏఐసీటీఈ ఇన్నోవేషన్ సెల్ అధికారి అభిషేక్‌రంజన్‌కు సన్మానం

బెంగళూరు, డిసెంబరు2(ఆంధ్రజ్యోతి): ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఐఐసీ) రానున్న రెండేళ్లలో 500కుపైగా సంస్థలకు విస్తరించనుందని ఏఐసీటీఈ ఇన్నోవేషన్ సెల్ అధికారి అభిషేక్‌రంజన్ అభిప్రాయపడ్డారు. ఐఐసీ 57 సంస్థలతో ప్రారంభమైందని అందులో రామయ్య అప్లైడ్ సైన్సెస్ యూనివర్సిటీ ఒకటన్నారు. నాలుగేళ్లకిందట 107 సంస్థలకు పెరిగాయని, మరో రెండేళ్లలో 500 సంస్థలకు విస్తరించనుందన్నారు. కర్ణాటకలో 1800కుపైగా సంస్థలు ఐఐసీలో భాగస్వామిగా ఉన్నాయని, కర్ణాటక, కేరళలోనే అత్యధికమన్నారు. ఏఐసీటీఈ ఛైర్మన్ టీజీ సీతారాం ఢిల్లీ నుంచి వర్చువల్‌గా పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా 16,400కుపైగా సంస్థలు ఐఐసీలో ఉన్నాయని, వీటిని సంఖ్య రూపంలో కాకుండా జాతీయస్థాయిలో పరిశోధనాశక్తిగా పరిగణించాలన్నారు. భారత్‌ను ఇన్నోవేషన్ ఇండెక్స్ గ్లోబల్‌టాప్ 20లోకి తీసుకెళ్లడం మా లక్ష్యమన్నారు. రామయ్య యూనివర్సిటీ కులపతి ప్రొఫెసర్ కులదీప్‌కుమార్ రైనా మాట్లాడుతూ రామయ్యలో ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ప్రాంతీయసభ జరపడం సంతోషంగా ఉందన్నారు. ఆధునిక సాంకేతికతకు పరిశోధనలే కొలబద్ద అన్నారు. మా సంస్థలలో పరిశోధనలు ఆవిష్కరణలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఏఐసీటీఈ సలహాదారుడు డాక్టర్ ఎన్‌హెచ్ సిద్దలింగస్వామి మాట్లాడుతూ యుక్తి ఇన్నోవేషన్ చాలెంజ్ ద్వారా యువ ఆవిష్కర్తలకు రూ.10లక్షల వరకు సీడ్ ఫండింగ్ ఇస్తామన్నారు. స్మార్ట్ ఇండియా హాకథాన్ ఉందన్నారు. ఏఐసీటీఈ ప్రాడక్ట్ సెషన్ ఫెలోషిప్ ఇస్తామన్నారు. ప్రతి విద్యార్థి బృందానికి రూ.37 వేలు అందిస్తామన్నారు. అసోసియేట్ డీన్ డాక్టర్ నయన పాటిల్‌తోపాటు బృందం అతిథులకు ప్రత్యేకంగా సత్కరించారు.

అపార్ట్‌మెంట్‌వాసులకు ఓనర్‌షిప్ బిల్లు ప్లీజ్



మీడియాతో బీఏఎఫ్ పదాధికారులు

బెంగళూరు, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): అపార్ట్‌మెంట్ యజమానులు, నివసించేవారికి అనుకూలంగా కర్ణాటక అపార్ట్‌మెంట్ ఓనర్, నిర్వహణా చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. బెంగళూరు అపార్ట్‌మెంట్ ఫెడరేషన్ (బీఏఎఫ్) ప్రతినిధులు మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడారు. బీఏఎఫ్ అధ్యక్షుడు సతీశ్‌మల్యా మాట్లాడుతూ బెంగళూరులో 1400కుపైగా అపార్ట్‌మెంట్‌లు, విల్లాలు ఉన్నాయన్నారు. సుమారు 15లక్షలమందికిపైగా నివసిస్తున్నారన్నారు. అపార్ట్‌మెంట్ యజమానులకు సమగ్ర చట్టానికి అనుగుణంగా ప్రత్యేక బిల్లును తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఆస్తిహక్కు బదిలీ, బిల్డర్, అపార్ట్‌మెంట్‌లో చేరే యజమానులకు సంపూర్ణ భాగస్వామ్యం రావాలన్నారు. వివాదాలకు తావివ్వకుండా ప్రత్యేకమైన బిల్లును బెళగావిలో జరిగే శాసనసభ సమావేశాలలో ప్రస్తావించాలన్నారు. రెండేళ్లకిందటే డీసీఎం డీకే శివకుమార్‌కు వివరించామన్నారు. బీఏఎఫ్ ప్రధాన కార్యదర్శి అరుణ్‌కుమార్, కోశాధికారి కిరణ్ హెబ్బార్‌లు పాల్గొన్నారు.

ఆంజనేయుడి విగ్రహ ప్రతిష్ఠాపన

దొమ్మసంద్ర, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): మహదేవపుర నియోజకవర్గ పరిధిలోని హాలనాయకనహళ్ళిలో 12 అడుగుల ఎత్తైన ఆంజనేయస్వామి ప్రతిష్ఠాపన కార్యక్రమం మంగళవారం భక్తిశ్రద్ధలతో జరిగింది. విశేషపూజల్లో దేవదాయశాఖ మంత్రి రామలింగారెడ్డి, హాలనాయకనహళ్ళి గ్రామపంచాయతీ మాజీ సభ్యుడు బాబురెడ్డి, సభ్యుడు శివారెడ్డి నేతృత్వంలో 12 అడుగుల ఏకశిలా విగ్రహానికి పూజలు చేశారు. అనంతరం మంత్రి రామలింగారెడ్డి మాట్లాడుతూ కొప్పళలోని అంజనాద్రి కొండపై సుమారు 200 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయన్నారు. కొండకు రోప్‌వే, కొండ చుట్టూ హైటెక్ పార్క్, బస్టాండ్, యాత్రీకులకు వసతి సముదాయం వంటి పనులు సాగుతున్నాయన్నారు. గోపూజ, గంగపూజ, నేత్రమిలన, నాడిసంధన, ప్రాణప్రతిష్ఠ, అభిషేకం, మహాభిషేకం, కుంభాభిషేకం, గణపతి హోమం, నవగ్రహహోమం, వాస్తుహోమం, ఇతర హోమాలు, పూర్ణాహుతి నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిని ఆత్మీయంగా సత్కరించారు. మహామంగళారతి అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. హాలనాయకనహళ్ళి పంచాయతీ అధ్యక్షులు సవితా బాబురెడ్డి, ఎమ్మెల్యే మంజుళా లింబావళి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రతిష్ఠాపన మహోత్సవంలో మంత్రి రామలింగారెడ్డి తదితరులు

టీటీడీలో ఉత్సాహంగా గీతాపారాయణం



గీతా కంఠస్థ పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం

బెంగళూరు, డిసెంబరు2(ఆంధ్రజ్యోతి): గీతాజయంతిని పురస్కరించుకుని స్థానిక వయ్యాలికావల్‌లోని టీటీడీ ఆలయ ప్రాంగణంలో సోమవారం భగవద్గీత పారాయణ కార్యక్రమం సాగింది. మహిళలు పాల్గొని 18 అధ్యాయాలను పారాయణ చేశారు. అనంతరం సంచాలకులు భుజంగరావు నేతృత్వంలో నవంబరు 23న జరిగిన గీతకంఠస్థ పోటీల విజేతలకు ప్రస్తుతం బహుమతులు ప్రదానం చేశారు. టీటీడీ స్థానిక సలహా కమిటీ అధ్యక్షుడు కనక మేడల వీర, సూపరిటెండెంట్ జయంతి, రాధాకృష్ణ అడిగ పాల్గొన్నారు.

తాగునీటి సరఫరా

పెనుకొండ, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): బాబయ్య ఉరుసు సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి హాజరైన భక్తుల సౌకర్యార్థం దర్గాపీఠాధిపతి సలావుద్దీన్‌బాబా ఆధ్వర్యంలో ఉచిత మినరల్ వాటర్ పంపిణీ చేపట్టారు. స్థానిక దర్గాసర్కిల్, దర్గాప్రాంగణం, ఆర్టీసీ బస్టాండు ఏరియా, రెవెన్యూ కార్యాలయం ప్రాంగణం, ఈద్గాప్రాంగణం తదితర ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా మినరల్ వాటర్‌ను సరఫరా చేస్తున్నారు.

మహిళకు గాయాలు

గోరంట్ల, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): మండలపరిధిలోని పులేరు, జీనవాండ్లపల్లి సమీపంలో గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులు చేస్తున్న చతీస్‌ఘడ్ వాసి నేహా వాహనంపై నుంచి పడి మంగళవారం తీవ్రంగా గాయపడ్డారు. నేహా హైవే పనుల్లో కార్మికురాలిగా పనిచేస్తోంది. వాహనంపై ఉండగా డ్రైవర్ వాహనాన్ని ముందుకు నడపడంతో అదుపు తప్పి కింద కుపడిపోయింది. తలకు తీవ్రగాయమైంది. చెవిలో రక్తం వచ్చి అసస్మారక స్థితిలో ఉండటంతో గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డాక్టర్ ఉషా చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం హిందూపురం పంపారు. ఈ విషయంపై ఆసుపత్రి వారు పోలీసులకు సమాచారం అందించారు.

దరఖాస్తు చేసుకోండి

పెనుకొండ టౌన్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అందిస్తున్న ప్రధానమంత్రి సోషల్ వికాస్ యోజన పథకంలో భాగంగా ఉచిత నైపుణ్యాభివృద్ధి సంస్థ కోర్సులకు దరఖాస్తులు చేసుకోవాలని మంత్రి సవిత ఓ ప్రకటనలో మంగళవారం తెలిపారు. ఈనెల 15వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని పేర్కొన్నారు. పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీకళాశాలలో కోర్సు అందుబాటులో ఉందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ముగిసిన రైతన్నా... మీకోసం

ఇంటింటి ప్రచారం పూర్తి

నేడు రైతు సేవాకేంద్రాల్లో వర్క్‌షాప్‌లు

వరుసగా మూడు సీజన్ల యాక్షన్ ప్లాన్ తయారీ

కమిషనరేట్‌కు నివేదికలు

అనంతపురం అర్బన్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): పంచసూత్రాలతో లాభసాటి వ్యవసాయ విధానాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'రైతన్నా.. మీకోసం' ఇంటింటి ప్రచారం మంగళవారంతో ముగిసింది. గతనెల 24వతేదీ నుంచి ఈ కార్యక్రమంలో భాగంగా క్షేత్ర స్థాయిలో ప్రచారం, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం జిల్లాలోని అన్ని రైతు సేవాకేంద్రాల్లో స్థానిక రైతులతో వ్యవసాయ అధికారులు, సిబ్బంది వర్క్‌షాప్ నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం జిల్లా వ్యవసాయాధికారి కార్యాలయంలో ఉమామహేశ్వరమ్మ.. వ్యవసాయ, అనుబంధ శాఖల ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. జిల్లావ్యాప్తంగా ఇప్పటిదాకా రైతన్నా.. మీకోసం నిర్వహణ తీరుపై చర్చించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆఖరు రోజు రైతు సేవాకేంద్రాల్లో రైతులతో వర్క్‌షాప్ నిర్వహించి, ఈ ఏడాది రబీ, వచ్చే ఏడాది ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించిన యాక్షన్ ప్లాన్ తయారీపై సమాలోచనలు జరిపారు.

నేడు వర్క్‌షాప్‌లు

రైతన్నా.. మీకోసంలో భాగంగా ఆఖరు రోజు బుధవారం జిల్లాలోని అన్ని రైతు సేవాకేంద్రాల్లో రైతులతో వర్క్‌షాప్‌లు ఏర్పాటు చేసి, పక్కాగా యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని నిర్ణయించారు. రైతు సేవా కేంద్రాలవారీగా తయారు చేసిన యాక్షన్ ప్లాన్‌ను క్రోడీకరించి, మండలాల వారీగా ప్రణాళికలు జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయానికి పంపనున్నారు. జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో మండలాల వారీగా వచ్చిన యాక్షన్ ప్లాన్‌ను క్రోడీకరించి, జిల్లా స్థాయి యాక్షన్ ప్లాన్‌ను రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనరేట్‌కు పంపనున్నారు.

పీఏబీఆర్ గేట్లు బంద్

● కుడికాలువలో పెరిగిన ప్రవాహం

కూడేరు, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని పెన్నహోబిలం రిజర్వాయర్ (పీఏబీఆర్) గేట్లను మంగళవారం బంద్ చేశారు. కుడికాలువకు నీటి విడుదలను పెంచడంతో రిజర్వాయర్ ప్రధాన గేట్లు బంద్ చేశారు. ప్రస్తుతం కుడి కాలువలో 650 క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉందని డీఈ వెంకటరమణ తెలిపారు. జీడిపల్లి రిజర్వాయర్ నుంచి 670 క్యూసెక్కుల నీరు పీఏబీఆర్‌లోకి వస్తోందన్నారు. రిజర్వాయర్ నుంచి దాదాపు 1000 క్యూసెక్కుల నీరు బయటకు వెళ్తోందన్నారు. కుడికాలువ నీరు మంగళవారం రోజున కూడేరు మండలం దాటి రాప్తాడు నియోజకవర్గంలోకి ప్రవేశించింది. కాలువ కింద దాదాపు 48 చెరువులను నింపడానికి చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. కుడికాలువ గేట్లు మొరాయించడంతో నీటి విడుదలకు ఇబ్బందులు తలెత్తాయి. అదే సమయంలో రిజర్వాయర్‌లోకి ఇన్‌ఫ్లో పెరగడంతో ప్రధాన గేట్లు ఎత్తి నీరు విడుదల చేశారు. కుడి కాలువ గేట్లను రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు, నిపుణులు చాకచక్యంగా పైకి లేపి, నీటిని విడుదల చేశారు. దీంతో ప్రధాన గేట్లను బంద్ చేశారు.



కలగళ్ల గ్రామం వద్ద కుడి కాలువలో ప్రవహిస్తున్న నీరు

పూత.. జాగ్రత్త..

● మామిడిలో సస్యరక్షణతో అధిక దిగుబడులు
● వాతావరణం మారుతోంది.. అప్రమత్తంగా ఉండాలి
● రైతులకు శాస్త్రవేత్తల సూచన



పూత మొగ్గ దశలో మామిడి

పుట్టపర్తి రూరల్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): జిల్లాలో మామిడి తోటలు పూత దశకు వచ్చాయనీ, సస్యరక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా ఉద్యానవన శాఖాధికారి చంద్రశేఖర్ సూచించారు. పూతను కాపాడుకుంటే మేలైన దిగుబడులు సాధించవచ్చని చెబుతున్నారు. మామిడిలో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలను ఆయన మంగళవారం వివరించారు. జిల్లాలో నవంబరులో కురిసిన వర్షాల కారణంగా మామిడితోటలు కాస్తా ఆలస్యంగా పూతకు వచ్చాయి. పుట్టపర్తి, బుక్కపట్నం, కొత్తచెరువు, కదిరి, గాండ్లపెంట, తలుపుల గోరంట్ల, తనకల్లు, ఓబుళదేవరచెరువు, నల్లమాడ తదితర మండలాల్లో 20వేల హెక్టార్లలో మామిడి సాగు చేస్తున్నారు. పూతదశలో ఉన్న మామిడితోటల రైతన్నలు మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా సరైన జాగ్రత్తలు పాటించాల్సి ఉంది. పూత ఒకేసారి రావడానికి మోనోక్రోటోఫాస్ 1.6 ఎంఎల్, సల్ఫర్ 2 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి. పదిరోజుల తర్వాత ఇమిడి క్లోప్రిడ్ 0.5 ఎంఎల్, హెక్సాజోనల్ 2 ఎంఎల్, 13:0:45, 10 గ్రాములతోపాటు ఏదేని సూక్ష్మధాతువు మిశ్రమం 2 గ్రాములు లీటరు నీటికి కలిపి స్ప్రే చేయాలి. పదిరోజుల అనంతరం బోరాన్ 2 గ్రాములు సూక్ష్మధాతువు 2 గ్రాములు, కార్బండాజిమ్ గ్రాము చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి. తేనెమంచు పురుగు కనిపిస్తే తోటలో ఇమిడాక్లోప్రిడ్ 0.5 ఎంఎల్ లీటరు నీటిలో కలిపి స్ప్రే చేసుకోవాలి. పూతమొగ్గలపై మంచు చేరుతుండడంతో పూత నల్లగా మారిపోయి పిందెకట్టకుండా రాలిపోతుంటే హెక్సాకొనజోల్ 2 ఎంఎల్‌గానీ, తయోక్సినేట్‌మిథైల్ గ్రాముగానీ 0.3 ఎంఎల్ ఇమిడాక్లోప్రిడ్ లీటరు నీటికి కలిపి స్ప్రే చేసుకోవాలి.

పండు ఈగను అరికట్టాలి



జిల్లా ఉద్యాన శాఖ అధికారి చంద్రశేఖర్

మామిడి కాయలను ఆకర్షించి రైతులను నష్టపరిచే పండు ఈగ నివారణ చర్యలు ఇప్పటి నుంచే చేపడితే నష్టాలను తగ్గించుకుని, అధిక దిగుబడులు సాధించవచ్చు. ఇందుకు పండుఈగను ఆకర్షించే బుట్టలు అమర్చుకోవాల్సి ఉంటుంది. జిల్లాలో మామిడితోటలు వారం రోజులుగా పూతదశలోకి వచ్చాయి. పూత ఆశాజనకంగా ఉంది. పూత పిందె దశలో సరైన సస్యరక్షణ యాజమాన్య పద్ధతులు పాటిస్తే మంచి దిగుబడులు సాధించవచ్చు. మామిడిపంటలో సస్యరక్షణ, యాజమాన్య పద్ధతులపై తోటల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటుచేసి, రైతులకు సూచనలు ఇస్తున్నామని ఉద్యానవన శాఖాధికారి వివరించారు.

నేడు భక్తరహళ్ళి నరసింహస్వామి కల్యాణం

మడకశిర రూరల్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): ప్రసిద్ధ భక్తరహళ్ళి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నరసింహస్వామి కల్యాణోత్సవం బుధవారం నిర్వహించనున్నారు. ఉదయం 11 గంటలకు కల్యాణోత్సవం ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తరహళ్ళి నరసింహస్వామి, జిల్లేడగుంట ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామివార్లను ప్రత్యేకంగా అలంకరించి, పూజలు చేశారు. హనమద్ వ్రతం, పవమన హోమాలు ఘనంగా నిర్వహించారు.



హోమం నిర్వహిస్తున్న అర్చకులు

ప్రాణాలు తీసిన పొగమంచు

● కర్ణాటకలో డివైడర్‌ను ఢీకొట్టిన కారు ● గుడ్డంపల్లికి చెందిన దంపతుల మృతి

మడకశిర రూరల్, టౌన్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని గుడ్డంపల్లి గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి(41), జ్యోతి(35) దంపతులు కర్ణాటకలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. వారి కుమారుడు మధుసూదన్ రెడ్డి, మరో వ్యక్తి చిదంబర రెడ్డి గాయపడ్డారు. పొగమంచు కారణంగా రోడ్డు కనిపించకపోవడంతో హొసకేరి వద్ద కారు డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో దంపతులు ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. కృష్ణారెడ్డి రెండేళ్ల క్రితం బెంగళూరుకి వలస వెళ్లారు. అక్కడ కారు నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. స్వగ్రామం గుడ్డంపల్లిలో బంధువుల పెళ్ళి ఉండంతో శనివారం తన భార్య, కుమారులు మధుసూదన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డితో కలిసి వచ్చారు. పెద్ద కుమారుడు మధుసూదన్ రెడ్డికి బెంగళూరులో పరీక్ష ఉండటంతో మరో వ్యక్తి చిదంబర రెడ్డితో కలసి సోమవారం తెల్లవారు జామున కారులో బెంగళూరుకు బయలుదేరారు. గుడ్డంపల్లి నుంచి 30 కి.మీ. ప్రయాణించాక ప్రమాదం జరిగింది. తల్లిదండ్రుల మృతితో ఇద్దరు కుమారులు దిక్కులేనివారయ్యారు. మధు హొసన్‌లో ఇంటర్ చదువుతుండగా, విష్ణు బెంగళూరులో తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. ఈ ప్రమాదంతో గ్రామంలో తీవ్ర విషాదం అలుముకుంది.



ప్రమాదంలో మృతి చెందిన కృష్ణారెడ్డి, జ్యోతి

చిత్రజ్యోతి
★ SINCE 1965 ★

కథను మలుపుతిప్పే పాత్ర పోషించాను



- సంయుక్త

'అఖండ 2: తాండవం' చిత్రంలో అవకాశం వచ్చినప్పుడు నేను చాలా బిజీగా ఉన్నాను. ఒక మంచి సినిమాలో అవకాశం వస్తే తిరస్కరించకూడదు అని భావించి డేట్స్ అడ్జెస్ట్ చేసుకొని నటించాను. ఈ సినిమాలో కథను మలుపు తిప్పే పాత్ర పోషించాను' అని సంయుక్త అన్నారు. నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'అఖండ 2: తాండవం'. నందమూరి తేజస్విని సమర్పణలో రామ్ ఆచంట, గోపీ ఆచంట నిర్మించారు. ఈ నెల 5న విడుదలవుతోంది. ఈ సందర్భంగా కథానాయిక సంయుక్త సినిమా విశేషాలను మీడియాతో పంచుకున్నారు.

- "అఖండ 2: తాండవం' చిత్రం 'అంచనాలకు మించి ఉండబోతోంది. బోయపాటి గారు గ్రేట్ విజన్‌తో తెరకెక్కించారు. విజువల్స్ అద్భుతంగా ఉంటాయి.
- ఈ చిత్రంలో నా పాత్ర చాలా కీలకంగా, స్టైలిష్‌గా ఉంటుంది. నా కెరీర్‌లో తొలిసారి ఓ మాస్ సాంగ్ చేశాను. ఇలాంటి మాస్ సాంగ్ ఇప్పటివరకూ చేయలేదు. చాలా కష్టపడ్డాను. ప్రాక్టీస్ చేసే సమయంలో మోకాలు దెబ్బతిని సహకరించకపోవడంతో ఫిజియోథెరపీ చేయించుకున్నా.
- బాలకృష్ణ గారు దర్శకుల నటుడు. వారు ఎలా చెబితే అలా చేస్తారు. నటుడిగానూ ఆయన విజన్ అద్భుతం. సెట్‌లో ఆయన చాలా స్నేహంగా ఉండేవారు. ఆయన నటించిన 'డాకూ మహరాజ్' నా ఫేవరేట్ చిత్రం.
- తమన్ సంగీతం, ముఖ్యంగా సంస్కృత శ్లోకాలతో సాగే నేపథ్య సంగీతం ప్రేక్షకులను అలరిస్తుంది. మా నిర్మాతలు రామ్, గోపీ గారు మేకింగ్‌లో రాజీ పడలేదు. సినిమాను ప్రేక్షకులకు చేరువ చేసేందుకు దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం కథానాయికగా స్వయంభు, నారీ నారీ నడుమ మురారి చిత్రాలు చేస్తున్నాను.


అఖండ 2
టికెట్ ధరల పెంపు

- ఏపీ ప్రభుత్వ అనుమతి

నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా నటించిన 'అఖండ 2' సినిమా టికెట్ ధరల పెంపునకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంగళవారం అనుమతిచ్చింది. ఈ నెల 5న ఈ చిత్రం విడుదలవుతోంది. నిర్మాతల వినతి మేరకు భారీ బడ్జెట్ సినిమాలకు ప్రభుత్వం ప్రత్యేక అనుమతి జారీ చేస్తోంది. అందులో భాగంగానే ఈ సినిమా విడుదలైన తొలి పది రోజులు టికెట్ ధరలు పెంచుకునేందుకు డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లకు పూర్తి అనుమతి లభించింది. సింగిల్ స్క్రీన్లలో సాధారణ రేటుపై రూ. 75, మల్టీప్లెక్స్‌ల్లో రూ. 100 పెంపునకు అనుమతించింది. ఈ నెల నాలుగున ప్రదర్శించే ప్రీమియర్ షో టికెట్ ధర రూ. 600గా నిర్ణయించారు.

బొమన్ సాబ్ లుక్

ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'రాజాసాబ్'. టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. జనవరి 9న విడుదలవుతోంది. ఈ చిత్రంలో అతీంద్రియ శక్తుల పరిశోధకుడిగా బాలీవుడ్ నటుడు బొమన్ ఇరానీ కీలక పాత్ర పోషిస్తున్నారు. మంగళవారం ఆయన పుట్టిన రోజు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ చిత్రబృందం స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేసింది. హారర్ కామెడీ జానర్‌లో ఎవర్‌గ్రీన్ మూవీగా నిలిచిపోయేలా 'రాజా సాబ్'ను రూపొందిస్తున్నారు దర్శకుడు మారుతి. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ ఈ చిత్రంలో హీరోయిన్లుగా నటిస్తున్నారు.



విందు భోజనంలా ఎంజాయ్ చేసే సినిమా



క్రికెట్ క్రీడ నేపథ్యంలో కామెడీ ప్రధానాంశంగా రూపుదిద్దుకున్న చిత్రం 'గోట్'. సుడిగాలి సుధీర్, దివ్యభారతి జంటగా నటించారు. ఎం. చంద్రశేఖర్ నిర్మించారు. మంగళవారం నిర్మాత దిల్‌రాజు టీజర్‌ను విడుదల చేసి, యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ 'అడ్డంకులను దాటుకొని ఈ సినిమాను అద్భుతంగా తీర్చిదిద్దాం. మంచి అభిరుచితో చేసిన సినిమా ఇది. ప్రేక్షకులు విందు భోజనంలా ఎంజాయ్ చేస్తారు. మణిశర్మ నేపథ్య సంగీతం సినీ ప్రియులను మెప్పిస్తుంది. త్వరలో విడుదల తేదీ ప్రకటిస్తాం' అని చెప్పారు. సహ నిర్మాత రవీందర్ రెడ్డి మాట్లాడుతూ 'ఈ సినిమాను మాస్ ఎంటర్‌టైనర్‌గా తీశాం. చంద్రశేఖర్ రెడ్డి ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డారు' అని తెలిపారు. ఆద్యంతం వినోదం పంచే చిత్రమిదని దివ్యభారతి తెలిపారు.

యువతకు కనెక్ట్ అయ్యే కథ



రివేంజ్ స్టోరీతో సాగే థ్రిల్లింగ్ ప్రేమకథా చిత్రం 'సైక్ సిద్ధార్థ్'. శ్రీనందు, యామిని భాస్కర్ జంటగా నటించారు. వరుణ్‌రెడ్డి దర్శకత్వంలో శ్రీనందు, శ్యామ్ సుందర్‌రెడ్డి నిర్మించారు. ఈ నెల 12న విడుదలవుతోంది. మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో చిత్రబృందం ట్రైలర్‌ను విడుదల చేసింది. ఈ సందర్భంగా శ్రీనందు మాట్లాడుతూ 'ఇప్పుడున్న సమాజానికి, యువతకు కనెక్ట్ అయ్యే కథతో తెరకెక్కిన చిత్రమిది. సురేశ్‌బాబు గారు సినిమా చూసిన వెంటనే పంపిణీ చేసేందుకు అంగీకరించారు. సురేశ్ ప్రొడక్షన్స్ ఈ సినిమాను తీసుకోవడంతో నా కల నెరవేరినట్లయింది' అని చెప్పారు. వరుణ్‌రెడ్డి మాట్లాడుతూ 'ప్రచార చిత్రాలకు చక్కని ప్రేక్షకాదరణ దక్కింది. అన్ని వర్గాల ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేసే చిత్రమిది. తెలుగు ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టుగా స్క్రీన్‌ప్లేలో చాలా మార్పులు చేశాం' అని చెప్పారు.

అనుమాన పక్షి వచ్చేది అప్పుడే



రాగ్ మయూర్, మెరిన్ ఫిలిప్ జంటగా 'డీజే టిల్లు' ఫేమ్ విమల్ కృష్ణ తెరకెక్కిస్తున్న చిత్రం 'అనుమాన పక్షి'. చిలక ప్రొడక్షన్స్‌పై రాజీవ్ చిలక, రాజేశ్ జగ్గియాని, హీరాచంద్ దండ్ నిర్మిస్తున్నారు. తాజాగా సినిమా విడుదల తేదీని వెల్లడిస్తూ ఓ వీడియోను షేర్ చేశారు మేకర్స్. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుందని తెలిపారు. వినోద ప్రధానంగా సాగే ఈ సినిమా విమల్ కృష్ణ మార్క్‌తో స్టైలిష్‌గా ఉండనుందని చెప్పారు. రాగ్ మయూర్ పాత్ర చాలా విభిన్నంగా ఉంటుందని పేర్కొన్నారు. అతిగా ఆలోచిస్తూ, అతి జాగ్రత్తతో ఉండే ఆయన రోల్ ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాక, కడుపుబ్బా నవ్విస్తుందని మేకర్స్ అన్నారు. బ్రహ్మాజీ, ప్రిన్స్ సెసిల్, అనన్య, చరిత్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి డీఓపీ: సునీల్‌కుమార్ నామా, సంగీతం: శ్రీచరణ్ పాకాల.

ప్రేమ కోసం యుద్ధం



రోషన్ కనకాల, సాక్షి మడోల్కర్ జంటగా 'కలర్ ఫొటో' ఫేమ్ సందీప్ రాజ్ తెరకెక్కించిన చిత్రం 'మోగ్లీ 2025'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బేనర్‌పై టీజీ విశ్వప్రసాద్, కృతిప్రసాద్ నిర్మించారు. ఈ నెల 12న సినిమా విడుదలవుతోంది. మంగళవారం చిత్రం ట్రైలర్‌ను హీరోయిన్ రష్మిక మందన్న విడుదల చేసి, చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ట్రైలర్‌లో పాత్రలను, కథా నేపథ్యాన్ని పరిచయం చేసిన విధానం ఆకట్టుకుంది. 'తన ప్రేమ కోసం యుద్ధం చేసే ప్రతీవాడు హీరోనే' అంటూ కథానాయకుడు పలికిన సంభాషణలు ఆకట్టుకున్నాయి. బండి సరోజ్‌కుమార్ ఈ సినిమాలో విలన్‌గా నటించారు. హర్ష చెముడు కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రానికి ఎడిటర్: కోదాటి పవన్‌కల్యాణ్, డీఓపీ: రామ మారుతి ఎమ్, సంగీతం: కాలభైరవ.

కాంతారపై కామెడీ



రణ్‌వీర్ క్షమాపణలు


కాంతార చిత్రంపై తాను చేసిన వ్యాఖ్యలకు బాలీవుడ్ హీరో రణ్‌వీర్ సింగ్ మంగళవారం క్షమాపణలు చెప్పారు. ఎవరినీ కించపరచడం తన ఉద్దేశం కాదని తెలిపారు. 'రిషబ్ శెట్టి బాగా నటించారని చెప్పడం కోసమే నేను అలా నటించాను. అలాంటి సన్నివేశాల్లో నటించాలంటే చాలా కష్టం. అయినా ఏ ఇబ్బంది లేకుండా అటువంటి సన్నివేశాలను ఎంతో ఈజ్‌తో చేసే ఆయనంటే నాకు చాలా ఇష్టం. మన దేశంలోని ప్రతీ సంప్రదాయం మీద నాకు అపారమైన గౌరవం ఉంది. నా వ్యాఖ్యలు ఎవరినైనా బాధపెట్టి ఉంటే క్షమించండి' అని పేర్కొన్నారు. 'కాంతార'పై రణ్‌వీర్ చేసిన వ్యాఖ్యలపై హిందూ జనజాగృతి సమితి ఫిర్యాదు చేసింది. ఆయన చేసిన కామెంట్స్ హిందువుల విశ్వాసాన్ని దెబ్బతీశాయని పేర్కొంది. గోవాలో ఇటీవలె ముగిసిన ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఇఫీ) వేడుకల్లో రణ్‌వీర్ 'కాంతార' చిత్రంపై చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. వేదికపై మాట్లాడుతూ "కాంతార' సినిమాలో రిషబ్ శెట్టి నటన అద్భుతం. హీరో పాత్రలోకి దెయ్యం ప్రవేశించినప్పుడు వచ్చే సన్నివేశాలు చాలా బాగున్నాయి" అని రణ్‌వీర్ పేర్కొన్నారు. ఆ సినిమాలో ఎంతో పాపులర్‌గా మారిన 'ఓ' అనే శబ్దాన్ని స్టేజీపై అనుకరించారు. దేవతను ఆయన దెయ్యంగా పోల్చాడని కర్ణాటక వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షమాపణలు చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు.

వినూత్నంగా వన్ బై ఫోర్



నూతన నటీనటులతో సరికొత్త తరహాలో తెరకెక్కిన కామెడీ థ్రిల్లర్ 'వన్ బై ఫోర్'. వెంకటేశ్ పెద్దపాలెం, అపర్ణ మల్లిక్ జంటగా నటించారు. బాహుబలి పళని కె. దర్శకత్వంలో రంజన రాజేశ్ గుంజల్, రోహిత్ రాందాస్ గుంజల్ సంయుక్తంగా నిర్మించారు. ఈ నెల 12న విడుదలవుతోంది. మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో చిత్రబృందం ట్రైలర్‌ను విడుదల చేసింది. ఈ సందర్భంగా వెంకటేశ్ పెద్దపాలెం మాట్లాడుతూ 'కొత్త తరహా కథాంశంతో ఈ క్రైమ్ డ్రామాను తీశాం. పళని గారి టేకింగ్ సినిమాకు ప్రత్యేకాకర్షణ. హారర్, సస్పెన్స్ అంశాలు, పోరాట ఘట్టాలు చాలా బావుంటాయి' అని చెప్పారు. దర్శకుడు మాట్లాడుతూ 'క్రైమ్ అంశాలతో పాటు మానవ సంబంధాలను చర్చిస్తూ సందేశాత్మకంగా సాగే చిత్రమిది. పతాక ఘట్టాలే సినిమాకు హైలెట్' అని చెప్పారు. కథ మీద నమ్మకంతో ఈ చిత్రాన్ని నిర్మించాం, ప్రేక్షకులు ఆశించే అంశాలతో ఆసక్తికరంగా సాగుతుంది అని నిర్మాతలు తెలిపారు.

విడుదలకు సిద్ధం



భాస్కర్, కోటేశ్వర రావు ప్రధాన పాత్రధారులుగా తెరకెక్కిన చిత్రం 'విధాత'. మణికంఠ రాజేంద్రబాబు దర్శకత్వంలో అప్పిని పల్లె భాస్కర చారి నిర్మించారు. విడుదలకు సిద్ధమైంది. ఈ సందర్భంగా మణికంఠ రాజేంద్రబాబు మాట్లాడుతూ 'ఇదో వైవిధ్యభరితమైన చిత్రం. పాత్రలన్నీ సహజ సిద్ధంగా ఉంటాయి' అని అన్నారు. 'ఓ యదార్థ సంఘటన ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందించాము' అని అప్పిని పల్లె భాస్కర చారి తెలిపారు.